విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు,మంగళవారం 30, ఏప్రిల్ 2024

దుర్మార్గుడు జగన్..రాష్ట్రంలో అహంకార పాలన

కోట్లను గెలిపించండి-చంద్రబాబు నాయుడు

విశాలాంధ్ర-డోన్: రాష్ట్రంలో దొంగలు పద్దారని,దుర్మార్గుడు జగన్అని మాజీ సీఎం నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రజాగలంలో భాగంగా సోమవారం డోన్ పాతబస్టాండ్ లో సభ నిర్వహించారు. ఉమ్మ అభ్యర్థి కోట్ల సూర్య ప్రకాష్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిందన్నారు. జగన్ నియంత పాలనతో రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చాడన్నారు.జగన్ వేషాలు అందరికి అర్థమయ్యాయన్నారు.ఐదేళ్లకోసారి కోడికత్తి, బాబాయ్ గొడ్డలి పోటు, గులకరాయ్ వేటు అంటూ ప్రజలను మరోసారి మోసం చేయడానికి సిద్ధమయ్యాడన్నారు. తలకు గాయమయితే రాయి లేదేఅని ఏద్దేవా చేశారు.రాష్ట్రంలో వ్యవసాయంత నాశనం చేశాడని మండిపడ్డారు.టీడీపీ లో అన్ని వర్గాలకు, అన్ని కులాలకు న్యాయం జరుగుతుందని, వైసీపీ పార్టీలో అది కనిపించడం లేదన్నారు. ఓకే సామజిక వర్గానికే జగన్ పనిచేస్తున్నడన్నారు.రాష్ట్రంలో విధ్వంసపాలన సాగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్, బుగ్గనలు ఇద్దరు సైకోగా మారి రాష్ట్రాన్ని అహంకార పాలనతో రాష్ట్రాన్ని పరిపాలించారన్నారు. రాష్ట్రమంతా చీకటి మయంగా మారి పేదల బతుకులు అంధకారంగా మారాయన్నారు. బుగ్గన పేరుకే ఆర్థిక మంత్రి అని రాష్ట్రాన్ని అప్పుల మంత్రిగా చేసాడన్నారు. ఈ సైకోజగన్ పాలనలో ఆరోగ్య శ్రీకి 1500 కోట్లు పెండింగ్లో పెట్టడన్నారు. జగన్, బుగ్గన ఈ ప్రభుత్వంలో రెట్టింపు అయ్యాయని ఆయన ఆరోపించారు. అన్నదాతకు ప్రతి సంవత్సరానికి మేము అధికారంలోకి రాగానే రూ.20 వేలు అందజేస్తామన్నారు. జూన్లో ప్రభుత్వం ఏర్పాటు కాగానే మే నుంచి 4000 రూపాయలు అందజేస్తామని ధీమా వ్యక్తం చేశారు. డోన్ లో ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన చేసింది ఏం లేదని మండిపడ్డారు. ఇక్కడ పెద్ద కుటుంబం నుంచి కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డిని పోటీలో నిలబెట్టామని ఆయనను అత్యధిక మెజార్టీతో గెలిపించాల్సిన బాధ్యత ప్రజల మీద ఉందన్నారు. విద్యావంతురాలు, రాజకీయ కుటుంబీకురాలైన బైరెడ్డి శబరిని నంద్యాల ఎంపీ అభ్యర్థిగా పోటీ చేయించామన్నారు. ఇద్దరిని గెలిపించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరు ప్రతి ఒక్కరు తీసుకోవాలని సూచించారు.కోట్ల మాట్లాడుతూ రైతు బిడ్డకు.... వ్యాపారావేత్తకు జరిగే ఎన్నిక ఇది అన్నారు. బుగ్గన నామినేషన్ సరిగా వేసుకోలేక ఎన్నికల అధికారిని బయపెట్టడని ఆరోపించారు. బుగ్గన చేసిందేమి లేదన్నారు. కావున ఎమ్మెల్యే, ఎంపికి సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈకార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ధర్మవరం సుబ్బారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి నాగేశ్వరరావుయాదవ్, మాజీ జడ్పీటీసీ కేఈ జయన్నలు పాల్గొన్నారు

సుబ్బారెడ్డికి న్యాయం చేస్తా

ఇక్కడ ఇన్చార్జిగా ఉన్నటువంటి ధర్మవరం సుబ్బారెడ్డికి అధికారంలోకి రాగానే న్యాయం చేస్తానని నారా చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు. సుబ్బారెడ్డి ప్రజలతో మమేకమై పనిచేశాన్నారు.అయితే కొన్ని కారణాలవల్ల ఆయనను అభ్యర్థిని మార్చాల్సి వచ్చిందని వెల్లడించారు. సుబ్బారెడ్డికి అధికారంలో రాగానే తగిన ప్రాధాన్యత ఉంటుందని వెల్లడించారు. సుబ్బారెడ్డి వర్గీయులంతా కోట్లను గెలిపించాలని కోరారు. అదేవిధంగా సుబ్బారెడ్డి నియోజవర్గంలో పేదలకు ఒకటిన్నర సెంటు స్థలం ఇస్తానని హామీ ఇచ్చాదని...

ఆ హామీ కూడా నేనే నెరవేరుస్తానన్నారు. బుగ్గన పాలన వల్ల నియోజకవర్గంలో మైనింగ్ అంతా ఆగిపోయిందన్నారు.

ఆళ్లగడ్డలో భారత కమ్యూనిస్టు పార్టీ కార్యాలయం ప్రారంభం

హాజరైన సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామాంజనేయులు..నంద్యాల జిల్లా కార్యదర్శి రంగనాయుడు

విశాలాంధ్ర-ఆళ్లగడ్డ : ఆళ్లగడ్డ పట్టణంలోని కోవెలకుంట్ల రోడ్డులో సోమవారం భారత కమ్యూనిస్టు పార్టీ కార్యాలయం (కమ్యూనిస్టు బాలయ్య భవన్) ను సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె. రామాంజనేయులు, జిల్లా కార్యదర్శి రంగనాయుడుల చేతుల మీదుగా పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ గతంలో ఆళ్లగడ్డ నియోజకవర్గం 1957లో నియోజకవర్గంగా ఏర్పాటు చేసినప్పటి నుండి రెండు సార్లు ఆళ్లగడ్డ నుంచి సీపీఐ పోటీ చేసి చాలా తక్కువ మెజారిటీతో ఓడిపోవడం జరిగిందని గుర్తు చేశారు. ఆళ్లగడ్డ నియోజకవర్గానికి పార్టీ కొత్త కాదని.. పార్టీ కార్యక్రమాలు అక్కడక్కడ నియోజకవర్గ మొత్తంగా మన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రజాసమస్యల కోసం ప్రజాఉద్యమాల పోరాటాల ద్వారా ప్రజలకు అందుబాటులో ఉంటామని ఈ సందర్భంగా తెలిపారు. జిల్లా కార్యదర్శి రంగనాయుడు మాట్లాడుతూ ఇక్కడ పనిచేసే నాయకత్వం ప్రజలకు ప్రజా సమస్యలకు అందుబాటులో ఉండి వారి సమస్యల కోసం పోరాడాలని ఇండియా కూటమిలో పోటీ చేసే అభ్యర్థులకు అందుబాటులో ఉండి ప్రచారంలో పాల్గొని భారీ గెలుపునకు కృషి చేయాలన్నారు. అందుకోసం ఇక్కడకూటమి అభ్యర్థులుగా పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని, మతతత్వ రాజకీయాలు చేస్తూ భారత రాజ్యాంగాన్ని అభాసు పాలు చేస్తు పరిపాలన సాగిస్తున్న బిజెపిని కచ్చితంగా గద్దెదించాలని పిలుపునిచ్చారు. ఈప్రారంభోత్సవ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకయ్య, రైతుసంఘం జిల్లా కార్యదర్శి సోమన్న, జిల్లా కార్యవర్గసభ్యులు నాగరాముడు, ధనుంజయ్, సీపీఐ ఆళ్లగడ్డ కార్యదర్శి భాస్కర్, డి.హెచ్పిఎస్ జిల్లా కార్యదర్శి ప్రభాకర్, రాష్ట్రవర్కింగ్ ప్రెసిడెంట్ శివ బాలకృష్ణ, పార్టీ సీనియర్ నాయకులు సంజీవులు, రుద్రవరం మండల కార్యదర్శి బాల నరసింహుడు, యువజన సమైక్య అధ్యక్ష కార్యదర్శులు మధు పాములేటి,ఇసుకపల్లె శాఖ కార్యదర్శి లింగయ్య మరియు రుద్రవరం, శిరివెళ్ల ముఖ్య కార్యకర్తలు పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

నందికొట్కూరును అభివృద్ధి చేసింది టీడీపీ ప్రభుత్వమే



విశాలాంధ్ర-నందికొట్కూరు: రాయలసీమ ద్రోహి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని రాయలసీమ ప్రజలకు అన్ని విధాల మోసం చేశాడని టిడిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. సోమవారం ప్రజాగలం, మన గలం ఎలక్షన్ ప్రచార కార్యక్రమంలో భాగంగా మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నందికొట్కూరు రావడం జరిగింది. ముందుగా ఆయనకు నందికొట్కూరు నియోజవర్గ ప్రజలు కొత్త బస్టాండు సమీపంలో ఉన్న మసీదు వద్ద ఘనంగా స్వాగతం పలికారు. అక్కడి నుంచి ర్యాలీగా పటేల్ సెంటర్కు చేరుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నందికొట్కూరు ను అభివృద్ధి చేసింది టిడిపి ప్రభుత్వం మే అని20 సంవత్సరాల చరిత్ర నందికొట్కూరులో ప్రజలు తిరగరాయబోతున్నారన్నారు. దళిత ద్రోహి సైకో జగన్ ను ఇక్కడి ప్రజలు ఫ్యాన్ రెక్కలు విడిచెందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. గత ఎన్నికల ముందు టిడిపి అధికారంలోకి వచ్చిందంటే భారతదేశానికి సీడ్ క్యాపిటల్ గా తంగడంచ ను చేయాలనుకున్న అయితే అధికారంలోకి రాలేక పోయమన్నారు. అధికారంలోకి వచ్చింటే నిరుద్యోగులకు ఉద్యోగాలు వచ్చి ఉండేవి అన్నారు. ఈ సైకో జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత అది ఏమి పట్టించుకోకుండా నిరుద్యోగులను గాలికి వదిలేయడం జరిగిందన్నారు. టిడిపి అధికారంలో ఉన్నప్పుడు లిఫ్ట్ పూర్తి చేసి 12 పంపులు ద్వారా రాయలసీమకు నీరు ఇవ్వడానికి శ్రీకారం చుట్టామన్నారు. అదేవిధంగా ఓర్వకల్లు హబ్ గ మార్చి విమానాశ్రయాన్ని ఒక సంవత్సరంలో పూర్తి చేశామన్నారు. సోలార్ పార్క్ దేశంలోనే అతిపెద్ద పార్కులో ఏర్పాటు చేసి 24 గంటలు విద్యుత్తు రావడానికి శ్రీకారం చుట్టామన్నారు. ఈ ఐదు సంవత్సరాలలో అభివృద్ధిని పట్టించుకోకుండా రాష్ట్రానికి ఈ సైకో జగన్ ఏమి చేశాడో ప్రజలకు చెప్పాలన్నారు. టిడిపి ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందారన్నారు. ఈ సైకో ముఖ్యమంత్రి కి రాష్ట్రంలో సంపద సృష్టించడం తెలియదని కాబట్టి రాయలసీమ హార్టికల్చర్ హబ్ గా తయారు చేయాలంటే వాటిపై అవగాహన ఉన్న అది మనకే సాధ్యమన్నారు. తండ్రికి తగ్గ బిడ్డ బైరెడ్డి శబరి, మాండ్ర శివానందరెడ్డి పార్టీ కోసం పట్టుదలతో ఎలా ఉన్నాడో నందికొట్కూరు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి కుమార్తె బైరెడ్డి శబరి తండ్రికి తగ్గ బిడ్డ అని నంద్యాల పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి టిక్కెట్టు ఇవ్వడం జరిగిందని ఆడబిడ్డను అందరూ ఆదరించాలన్నారు. అదేవిధంగా నందికొట్కూరు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గిత్త జయ సూర్యను ఇద్దరినీ భారీ మెజార్టీ గెలిపించి వైసీపీకి బుద్ధి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నంద్యాల పార్లమెంట్ ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డి, నంద్యాల టిడిపి ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరి, నందికొట్కూరు ఎమ్మెల్యే టిడిపి అభ్యర్థి గిత్త జయసూర్య, జనసేన నాయకులు రవికుమార్, బిజెపి నాయకులు దామోదర్ రెడ్డి, టిడిపి నాయకులు గుండం రమణారెడ్డి, కోనేటమ్మ పల్లె రఘురామిరెడ్డి, మిడుతూరు ఖాతా రమేష్ రెడ్డి, గిరీష్ రెడ్డి, పట్టణ టిడిపి నాయకులు షకీల్ అహ్మద్, జమీల్, జాకీర్, ముత్తు, వివిధ మండలాల టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ పాలనలో రైతన్న నష్టపోయాడు-బీసీ ఇందిరమ్మ

విశాలాంధ్ర-కోవెలకుంట్ల: మండల కేంద్రమైన కోవెలకుంట్ల పరిధిలోని గుంజలపాడులో సోమవారం తెలుగుదేశం పార్టీ నిర్వహించిన ప్రజాగళం కార్యక్రమానికి బీసీ ఇందిరమ్మ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆమె ప్రసంగిస్తూ గడిచిన ఐదు ఏళ్లగా రైతులకు గిట్టుబాటు ధరలు లేక ఇబ్బందులు పడుతుంటే ఈ అసమర్థ వైసీపీ ప్రభుత్వం మొద్దు నిద్ర పోయింది అని మండిపడ్డారు. రైతులకు సాగుకు సరైన సమయానికి నీళ్లు అందివ్వక రైతులకు ఇబ్బందులకు గురి అయ్యారు, కష్టపడే రైతు గత ఐదు ఏళ్లుగా నష్టపోతూనే ఉన్నాడు. రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న ఈ అసమర్థత ప్రభుత్వానికి ఏమి పట్టదు అన్నట్టుగా ఉలుకు, పలుకు లేకుండా ఉన్నది అని బీసీ ఇంద్రారెడ్డి అన్నారు. అలాగే తెలుగుదేశం ప్రభుత్వం వస్తే అన్నదాత పథకం ద్వారా రాష్ట్రంలలో ని ప్రతి రైతుకు ఏడాదికి 20,000 రూపాయల ఆర్థిక సాయం అందించాలని తెలుగుదేశం నిర్ణయించిందని తెలిపారు. అంతేకాకుండా యువగళం పథకం ద్వారా ఆంధ్రప్రదేశ్ లోని 20 లక్షల నిరుద్యోగులకు ఉపాధి, మరియు ప్రతి నిరుద్యోగికి 'యువగళం నిధి' కింద నెలకు 3000 రూపాయలను తెలుగుదేశం అధికారంలోకి రాగానే ఇస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకుడు ఆమదాలమదిలేటి, జి. ఉషనయ్య, స్థానిక టీడీపీ సుబ్బారెడ్డి, పుల్లారెడ్డి, రామ్మోహన్ రెడ్డి, గోవింద్ రెడ్డి, లక్ష్మి దేవి, మధు, టిడిపి నాయకులు,జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసీపీని వీడి టీడీపీలో చేరిన ఆకుమల్ల వైసీపీ నాయకులు

బనగానపల్లె: బనగానపల్లె తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన చేరికల కార్యక్రమంలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బీసీ జనార్దన్ రెడ్డికి మద్దతుగా సంజామల మండలం, ఆకుమల్ల గ్రామానికి చెందిన కమాల్ బాషా, అమీర్ బాషా, ఖాసీం బాషా, హుసేన్ బాషా, మహబూబ్ బాషా, నాగూర్ బాషా, హాజీవలి, జమాల్ బాషా, మౌలాలి, ఖాసీం, రవీంద్ర, యూసుఫ్, తిరుపం రెడ్డి, శ్రీను, శివ, కంభయ్య, కంభగిరి రాముడు, టైలర్ సుంకన్న, రవి, సుందరయ్య, శ్రీకాంత్, నాగరాజు తదితర 25 కుటుంబాలు టీడీపీలో చేరారు. చేరిన నాయకులు మాట్లాడుతూ బనగానపల్లె నియోజకవర్గం అభివృద్ధి బాట పట్టాలి అంటే అది బీసీ జనార్దన్ రెడ్డితోనే సాధ్యమని వైసిపిని వీడి టీడీపీలో చేరడం జరిగింది అని తెలిపారు. వచ్చే ఎన్నికలలో తప్పకుండా బీసీ జనార్దన్ రెడ్డిని గెలిపించుకుంటామని తెలిపారు.బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం మరియు గౌరవం కల్పిస్తాము అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, బీసీ అభిమానులు పాల్గొన్నారు.

పసుపులలో ప్రజాగళం విజయవంతం చేయండి

మంగళవారం సాయంత్రం (నేడు) 3.30 గంటలకు పసుపుల గ్రామంలో ప్రజాగాళం కార్యక్రమం విజయవంతం చేయాలని బీసీ జనార్దన్ రెడ్డి వ్యక్తిగత కార్యదర్శి మురళీమోహన్ రెడ్డి తెలిపారు.బనగానపల్లె టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొంటారని ప్రజలు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

స్వతంత్రులతో బలవంతపు ఉపసంహరణకు ప్రయత్నం

సమయం ముగిసిందన్న అధికారులు

ఆగ్రహం వ్యక్తం చేసిన మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ

విశాలాంధ్ర- డోన్ : డోన్ నియోజకవర్గంలో ఒక స్వతంత్ర అభ్యర్థిని నామినేషన్ ఉపసంహరించుకోమని కొందరు ఒత్తిడి చెయ్యడం డోన్ పట్టణంలో కలకలం రేగింది. నామినేషన్ల ఉపసంహరణకు చివరిరోజైన సోమవారం స్వతంత్ర అభ్యర్థి బి.రామదుర్గం గ్రామానికి చెందిన ఆనంద్ పట్టణంలోని ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి గుర్తు కేటాయించారేమో తెలుసుకునేందుకు వెళ్లారు. అక్కడ అధికారులు నామినేషన్లు ఎక్కువగా ఉన్నాయని ఉపసంహరించుకుంటే బాగుంటుందని ఆఅభ్యర్థికి సూచించినట్లు తెలిసింది. అందుకు ఆయన నిరాకరించి తన గుర్తు ఏమిటో చెప్తే ప్రచారం ప్రారంభిచుంటానని స్పష్టం చేశారు. ఈ విషయం తెలుసుకున్న టీడీపీ అభ్యర్థి కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి సతీమణి కోట్ల సుజాతమ్మ మరో నేత సుబ్బారెడ్డితో కలిసి హుటాహుటిన ఎన్నికల అధికారి కార్యాలయానికి చేరుకొన్నారు. అక్కడ అధికారులతో స్వతంత్ర అభ్యర్థి ఎందుకు ఉపసంహరించుకోవాలో చెప్పాలంటూ నిలదీశారు. సుబ్బారెడ్డి సైతం స్వతంత్ర అభ్యర్థి ఉపసంహరించుకునే ప్రశ్న లేదని అధికారులకు తేల్చి చెప్పారు. ఆర్వో కార్యాలయంలో ఈ చర్చ జరుగుతున్న సమయంలోనే వైసీపీ కార్యకర్తలు భారీ సంఖ్యలో అక్కడ కనిపించడటంతో నామినేషన్ ఉపసంహరణ అంశం ఉద్రిక్తతకు దారితీసింది. అధికారులు మాత్రం తాము ఉపసంహరించుకోమని చెప్పలేదని నామినేషన్లు ఎక్కువగా ఉన్నాయన్న విషయం మాత్రమే స్వతంత్ర అభ్యర్థికి తెలియజేశామని సుజాతమ్మ సుబ్బారెడ్డి లకు స్పష్టం చేశారు. ఉపసంహరణకు సమయం ముగిసిందని ఇక పోటీలో ఉన్నట్లేనని స్వతంత్ర అభ్యర్థి ఆనంద్‌కు తెలిపారు. అభ్యర్థులందరికీ గుర్తు కేటాయించిన తర్వాత సమాచారం పంపుతామని అభ్యర్థి ఆనంద్‌కు తెలియజేశారు. దాంతో ఉపసంహరణ అంశానికి తెరపడింది. అక్కడి నుంచి సుజాతమ్మ, సుబ్బారెడ్డిలు వెనక్కి రాగా కొద్దిసేపటికే ఆనంద్ టిడిపి కార్యాలయానికి చేరుకున్నారు. అక్కడ ఆయన విలేకరులతో మాట్లాడుతూ తాను దళితుడిని తన సిద్ధాంతాల కోసం స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయాలని నిర్ణయించుకుని నామినేషన్ వేశానని తెలిపారు. ఉపసంహరణ గడువు ముగిసిన తర్వాత ఆర్వో కార్యాలయానికి వెళ్ళగా తన నామినేషన్ ఉపసంహరించుకోమని ఓ అధికారి ఒత్తిడి తీసుకువచ్చారని పేర్కొన్నారు.

నంద్యాల పార్లమెంటుకు 31 మంది పోటీ

విశాలాంధ్ర - నంద్యాల : నామినేషన్ల ఉప సంహరణ ప్రక్రియ ముగిసిన అనంతరం జిల్లాలోని పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాల వారిగా ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థుల వివరాల జాబితాను అధికారులు ప్రకటించారు. నంద్యాల పార్లమెంటు బరిలో 31 మంది. శ్రీశైలం -18, బనగానపల్లె -28, ఆళ్లగడ్డ-18, నంద్యాల -28, డోన్ అసెంబ్లీ -16 మంది అభ్యర్థులు బరిలో నిలిచినట్లు తెలిపారు.

హుండీ లెక్కింపు ద్వారా రూ.77.52 లక్షల ఆదాయం

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఎగువ అహోబిలంలో సోమవారం హుండీ కానుకల లెక్కింపు జరిగింది.స్వామి వారికి నగదు రూపంలో వచ్చిన కానుకల విలువ రూ.77,52,107(అక్షరాల డెబ్బై ఏడు లక్షల ఏభై రెండు వేల నూట ఏడు రూపాయలు) వచ్చాయని కమ్యూనికేషన్ అధికారి సేతు రామన్ తెలిపారు.

పార్లమెంట్ అభ్యర్థిగా వెంకటరమయ్య పోటీ

విశాలాంధ్ర నంద్యాల రూరల్: నంద్యాల పార్లమెంటు అభ్యర్థిగా వెంకటరమయ్య పోటీలో ఉన్నట్లు అధికారులు తెలిపారు.దీంతో బనగానపల్లె మండలం పలుకూరుకు చెందిన వెంకటరమణయ్య నంద్యాల పార్లమెంటు స్వతంత్ర అభ్యర్థిగా పోటీలో నిలిచినట్లు తెలిసింది.

ప్రతిభా విద్యార్థులకు సత్కారం

విశాలాంధ్ర- వెలుగోడు : వెలుగోడు శాఖా గ్రంథాలయంలో పది ఫలితాల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను సోమవారం సత్కరించటం జరిగింది. మండల టాపర్స్ సాయి చరణ్ 593, నితిన్ 592 మార్కులు సాధించడమైనది. వారికి గ్రంథాలయాధికారి సుమలత ఆధ్వర్యంలో మెమెంటోస్ ఇవ్వడమైనది. ప్రభుత్వ టీచర్లు కూడా నగదును బహుమతిగా ఇవ్వడమైనది.ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు రామకృష్ణ, రవి, పార్థసారథిరెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు , గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

చిప్సను తరలిస్తున్న లారీని పట్టివేత

విశాలాంధ్ర-జిల్లా పరిషత్తు : బనగానిపల్లె మండలం పాతపాడు నుంచి సోమవారం అక్రమంగా మజా చిప్సను బెంగళూరుకు రవాణా చేస్తున్నటువంటి లారీని సీల్ చేయడం జరిగిందని సీల్ చేసిన లారీని ప్యాపిలి పోలీస్ స్టేషన్లో ఉంచడం జరిగిందని జిల్లా మైనింగ్ డిప్యూటీ డైరెక్టర్ రాజశేఖర్ విలేకరులతో తెలిపారు ఈ తనిఖీలో విజిలెన్స్ రాయల్టీ నవీన్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

పొత్తుల కూటమిని మరోసారి చిత్తు చేయండి-నాగిని రవి సింగారెడ్డి

విశాలాంధ్ర - నంద్యాల : ఎన్నికల వేళ పొత్తుల కూటమి మరోసారి అబద్దాలతో మీ వద్దకు వస్తుందని మేనిఫెస్టో అమలు చేయడంలో ఘోరంగా విఫలమై ఓడిన ఈ పొత్తుల కూటమి నాయకులను మరోసారి ఓడించాలని నాగిని రవి సింగారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం నంద్యాల పట్టణం నాలుగోవార్డ్‌లో కౌన్సిలర్ తబ్రేజ్ ఆధ్వర్యంలో వైసీపీ అభ్యర్థి ఎమ్మెల్యే శిల్పా రవి సతీమణి నాగిని రవి సింగారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగిని రవి సింగారెడ్డి మాట్లాడుతూ పేదల జీవితాలకు భరోసా కొనసాగాలంటే వైఎస్ఆర్సిపి ప్రభుత్వాన్ని గెలిపించాలని, ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి అఖండ మెజార్టీని అందించాలని కోరారు. పేదల జీవితాలకు భరోసానిస్తున్న నవరత్నాలు ప్లస్ సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైఎస్ఆర్సిపిని మరోసారి గెలిపించాలని తెలిపారు. సుపరిపాలన అందిస్తున్న జగనన్నను మళ్లీ సీఎంగా చూడాలంటే పేదల ప్రభుత్వం రావాలంటే, నంద్యాలలో వైఎస్ఆర్సిపి జెండా ఎగురవేయాలంటే మరోసారి మీ అందరి చల్లని ఆశీర్వాదాలను వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డికి, ఎంపీ అభ్యర్థి పోచ బ్రహ్మానంద రెడ్డికి అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు ఖాసీం, హుస్సేన్ రెడ్డి, కోల చిన్న రామయ్య, సలాంఖాన్, గౌండ రసూల్, మాలిక్, వేణుగోపాల్, మెకానిక్ వల్లి, తిరివీధి సురేష్, సముద్రాల కుమార్, అక్బర్ అలీ తదితరులు పాల్గొన్నారు.

మద్దూరు సర్పంచ్ మృతి

విశాలాంధ్ర-చాగలమర్రి: మండలం లోని మద్దూరు సర్పంచు లక్ష్మీఓబులమ్మ (69) అనారోగ్యంతో సోమవారం మృతి చెందింది. విషయం తెలుసుకున్న నియోజకవర్గ టిడిపి నాయకులు కిరణ్మయి, టీడీపీ మండల కన్వీనర్ లాయర్ నరసింహారెడ్డి లు గ్రామానికి చేరుకొని మృతదేహంపై పూలమాల వేసి నివాళులు అర్పించి,కుటుంబీకులకు తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసారు. సంతాపం తెలిపిన వారిలో టీడీపీ నాయకులు సుబ్రమణ్యం, లక్ష్మినారాయణ,సుబ్బరాయుడు,అంజీ, పంచాయతీ కార్యదర్శి స్వర్ణ కుమార్, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

ఆళ్లగడ్డ మండలంలో ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : మండలంలోని చింతకొమ్మదిన్నె, చిన్న కందుకూరు, యస్. లింగందిన్నె, గూబగుండం, గోపులాపురం, పెరాయపల్లె, నల్లగట్ల, జి. జంబులదిన్నె, బత్తులూరు, బృందావనం, నందింపల్లె, శాంతి నగరం, విజయనగరం గ్రామాలలో ఎన్నికల ప్రచార రోడ్ షోలో ఆళ్ళగడ్డ నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గంగుల బ్రిజెంద్రరెడ్డితో కలిసి వైసీపీ నాయకులు భూమా కిషోర్ రెడ్డి ప్రచారంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం వైకాపాతోనే సాధ్యమన్నారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిపి రాఘవేంద్రారెడ్డి,చిన్న పిల్లల వైద్యులు సురేంద్రనాథ్ రెడ్డి, చింతకొమ్మదిన్నె నాయకులు ప్రభాకర్ రెడ్డి, చిన్న కందుకూరు నాయకులు గంగుల రామిరెడ్డి, నల్లగట్ల నాయకులు భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీని వీడి వైసీపీలో చేరిక: ఆళ్లగడ్డ మండలం చింతకొమ్మదిన్నెకు చెందిన 15 కుటుంబాలు టీడీపీని వీడి వైసీపీలో చేరారు.

ఓటరు స్లిప్పుల పంపిణీ

విశాలాంధ్ర-చాగలమర్రి: మండలంలోని ఆయా గ్రామాలతో పాటు పట్టణంలో ఓటరు స్లిప్పుల పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం చేపట్టారు. పట్టణంలోని వార్డుల్లో బూతుల వారిగా తిరిగి ఓటరు స్లిప్పులను పంపిణీ చేశారు. సార్వత్రిక ఎన్నికల్లో వారివారి వారి ఓటు హక్కును వినియెగించు కునేందుకు స్లిప్పులను పంపిణీ చేసినట్లు బిఎల్ఓలు తెలియజేశారు.

సూపర్ సిక్స్ ముందు జగన్ మ్యానిఫెస్టో వెలవెల- ఎన్ఎండి ఫరూక్

విశాలాంధ్ర - నంద్యాల : జగన్ విడుదల చేసిన మ్యానిఫెస్టోతో జగన్ రాజకీయ అస్త్రసన్యాసం చేస్తాడని, మా సూపర్ సిక్స్ ముందు జగన్ రెడ్డి మ్యానిఫెస్టో వెలవెలపోయిందని నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్, మాజీ మంత్రి ఏరాసు ప్రతాపరెడ్డి, మాజీ విత్తనావృద్ధి సంస్థ చైర్మన్ ఏవి సుబ్బారెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, తులసిరెడ్డి, నంద్యాల టిడిపి అబ్జర్వర్ పోతురాజు రవికుమార్, నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా 12వ వార్డుకు చెందిన వైసీపీ నాయకులు ఇసుక డిపో చాంద్ బాషా, బషీర్, అప్సర్, షేరు, వలి భాష, జోసఫ్ తంబి, అబ్దుల్లా, వలి, పుల్లయ్య షేక్షా , అమీర్ లతోపాటు 300 మంది వైసీపీ నాయకులు టిడిపిలో చేరారు. వారికి నాయకులు టిడిపి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఫరూక్ మాట్లాడుతూ జగన్ పాలనపై ప్రజల్లో తిరుగుబాటు ప్రారంభమైందని, వచ్చేనెల 13న సైకో జగన్ ఇంటికి పోవడం ఖాయమన్నారు. దోచుకోవాల్సిందంతా దోచుకుని, దాచుకున్నాక జగన్ చేతులెత్తేశాడని, మే13న జరగబోయేది కురుక్షేత్ర యుద్ధమని ఈ యుద్ధంలో కౌరవ వధ జరుగుతుందిని, ఎన్నికల్లో విజయదుందుభి మోగించి కౌరవసభను గౌరవసభగా మారుస్తామన్నారు. చంద్రబాబు విడుదల చేసిన సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు. అనంతరం నంద్యాల ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఎన్ఎండి ఫరూక్ నంద్యాల ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బైరెడ్డి శబరిలకు ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు.

హస్తం గుర్తుకు ఓటు వేసి నన్ను గెలిపించండి గోకుల కృష్ణారెడ్డి

విశాలాంధ్ర -నంద్యాల రూరల్ : రాబోయే ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి నన్ను గెలిపించాలని గోపవరం గోకుల కృష్ణారెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని మిట్నాల,నందమూరి నగర్,వైఎస్ఆర్ నగర్ కాలనీల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మే 13న జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి నన్ను పార్లమెంట్ అభ్యర్థి లక్ష్మీ నరసింహను అత్యధిక మెజార్టీ గెలిపించాలన్నారు. ముఖ్యంగా బిజెపి పార్టీ అనుసరిస్తున్న విధానాల వల్ల ముస్లిం, క్రిస్టియన్స్ సోదరులు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 14 ఏళ్ళు ముఖ్యమంత్రిగా పని చేసి ఇంటికో ఉద్యోగం లేదంటే నిరుద్యోగ భృతి కల్పిస్తామని మాయమాటలు చెప్పారు. కానీ ఎటువంటివి కల్పించకపోగా మతతత్వ పార్టీ అయినా బిజెపి పార్టీతో కలిసి ముస్లిం క్రిస్టియన్స్ మైనార్టీ సోదరులకు ఎంతో ద్రోహం చేస్తున్నారని ధ్వజమెత్తారు.నంద్యాల అసెంబ్లీ అభ్యర్థిగా బయలుదేరిన ఎన్ ఎండి ఫరూక్ తెలుగుదేశం పార్టీ ,జనసేన పార్టీ, బిజెపి పార్టీలతో జత కలసి మమ్మల్ని గెలిపించండి మేము అభివృద్ధి చేస్తామని చెప్పుకుంటూ 2024 ఎన్నికల్లో దిగడం చాలాబాధాకరంగా ఉందన్నారు. గతంలో నంద్యాల స్థానిక టేక్కే మార్కెట్ యార్డులో టీడీపీ సమావేశంలో ముస్లిం సోదరులు తమ న్యాయమైన కోర్కెలను నాటి సీఎం చంద్రబాబును ప్రశ్నించి న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. కానీ ఇదే చంద్రబాబు సీఎం స్థానంలో ఉండి ముస్లింలపై దేశద్రోహం కేసు పెట్టడం జరిగిందన్నారు. ఇదే చంద్రబాబు ఈరోజు బిజెపి జనసేన పార్టీలతో జతకట్టి ఓట్ల కోసం ముందుకు వస్తున్నారు.కానీ ముస్లిం సోదరులకు క్రిస్టియన్ సోదరులు గమనించాలన్నారు. ప్రధానంగా శిల్పా కుటుంబం నంద్యాలను మేము ఎంతో అభివృద్ధి చేశామని గొప్పలు చెప్పుకోవడం అలాగే సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని చెప్పుకోవడం తప్ప వీరు చేసింది ఏమీ లేదని ఆయన ఆరోపించారు. నంద్యాల ప్రజలు గమనించి ఎవరికి ఓటు వేస్తే నంద్యాల అభివృద్ధి చెందుతుందో గమనించి హస్తం గుర్తుపై ఓటు వేసి నంద్యాల నియోజకవర్గ ప్రజలు రుణం తీర్చుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

కష్టజీవులందరూ ఓటేద్దాం- కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థిని గెలిపించుకుందాం...!

విశాలాంధ్ర-పత్తికొండ: ఇండియా కూటమి బలపరుస్తున్న అభ్యర్థులను గెలిపించుకుందాం అని పట్టణ కార్యదర్శి ఎస్. రామాంజనేయులు, జిల్లా సమితి సభ్యులు కృష్ణయ్య ఓటర్లను కోరారు. సోమవారం పట్టణంలోని ఎస్సీ కాలనీ, ఆంజనేయ నగర్‌లలో ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళితులను మోసం చేస్తూ,దళితకాలనీలను పట్టించుకోని వారికి ఓట్లతో బుద్ధి చెప్పాలన్నారు. దళితులకు అండగా ఉన్న సీపీఐ ఎమ్మెల్యే అభ్యర్థి రామచంద్రయ్య కంకి కొడవలి గుర్తుకు, రాంపుల్లయాదవ్ హస్తంగుర్తుకు ఓటు వేసి వేయించి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈకార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు అల్తాఫ్, పట్టణ సహాయ కార్యదర్శి ఎంకే. సుంకన్న, శ్రీనివాసులు,గుండుబాష,నాగేంద్ర, ప్రజానాట్యమండలి నాయకులు నాగరాజు, శివయ్య, రవి, నరసప్ప ,ధనుంజయుడు, కారుమంచి ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

పేదల నాయకుడు రామచంద్రయ్యను గెలిపించండి

ఇండియా కూటమి బలపరుస్తున్న సీపీఐ అసెంబ్లీ అభ్యర్థి పేదల నాయకుడు పి.రామచంద్రయ్యను గెలిపించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య తెలిపారు. సోమవారం అసెంబ్లీ అభ్యర్థి పి.రామచంద్రయ్య, సీపీఐ జిల్లాకార్యదర్శి బి. గిడ్డయ్య, మండల కార్యదర్శి డి.రాజాసాహెబ్‌తో కలసి మండలంలోని చందోలి గ్రామంలో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలను కలుసుకొని ఓట్లు అభ్యర్థించారు. పులికొండ, కనకదిన్నె, కోతిరాళ్ల, దూదేకొండ గ్రామంలో ఇంటింటికి తిరిగి విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా రామచంద్రయ్య మాట్లాడుతూ పేద ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండే తనను ఆదరించినట్లయితే, అసెంబ్లీలో రైతు, కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలపై తమ గళం వినిపిస్తానన్నారు. నియోజకవర్గం అభివృద్ధితో పాటు సాగు, తాగునీరు, టమోటా జ్యూస్ ఫ్యాక్టరీ ఏర్పాటు, యువతకు ఉపాధి అవకాశాలు, వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు కు కృషి చేస్తానన్నారు. అసెంబ్లీ అభ్యర్థి రామచంద్రయ్య కంకి కొడవలి గుర్తుకు, కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి రాం పుల్లయ్య యాదవ్ హస్తం గుర్తుకు తమ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆస్పరి మండల కార్యదర్శి విరుపాక్షి, సిపిఐ జిల్లా సమితి సభ్యులు కారన్న, పెద్దఈరన్న, నాగేంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ అభ్యర్థి రామచంద్రయ్యను గెలిపించాలి

వెల్దుర్తి : ఇండియా కూటమి కాంగ్రెస్, సిపిఎం పార్టీలు బలపరిచిన సీపీఐ పత్తికొండ నియోజకవర్గం అసెంబ్లీ అభ్యర్థి కామ్రేడ్ పి రామచంద్రయ్య కంకి కొడవలి గుర్తుకు ఓటు వేసి వేయించి గెలిపించాలని సీపీఐ జిల్లా సహాయకార్యదర్శి ఎస్ మునెప్ప,సీపీఐ జిల్లాపట్టణ కార్యవర్గ సభ్యులు రామకృష్ణారెడ్డిలు కోరారు. సోమవారం వెల్దుర్తి మండలం సర్పరాజపురం , బోయినపల్లి తదితర గ్రామాల్లో ఆయన ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ అభ్యర్థిగా రామచంద్రయ్య, కంకికోడవలి, ఎంపీ కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి రాం పుల్లయ్య యాదవ్, హస్తం గుర్తుపై హస్తం గుర్తుకే ఓటేసి గెలిపించాలన్నారు.

ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మునెప్ప, ఆటో వర్కర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈశ్వ రయ్య, కర్నూలు జిల్లా.భవన నిర్మాణ ప్రధాన కార్యదర్శి రెహమాన్, చంద్రశేఖర్, వెల్దుర్తి ఏఐ టీయూసీ మండల అధ్యక్షుడు బి.మాధవ స్వామి, వెల్దుర్తి, కర్నూలు స్టాండ్ ఆటోవర్కర్స్ చంద్రశేఖరప్ప, సురేష్, రాయుడు, సుధాకర్, రాజేష్ మొదలగువారు ప్రచారంలో పాల్గొన్నారు.

భూ పోరాటాల యోధుడు అయ్యప్పగౌడ్

విశాలాంధ్ర-ఆదోని రూరల్: పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కామ్రేడ్ అయ్యప్ప గౌడ్ మూడవ వర్ధంతి స్థానిక సీపీఐ కార్యాలయం నందు సీపీఐ మండల కార్యదర్శి కల్లుబావిరాజు అధ్యక్షతన సోమవారం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమాన్ని నిర్దేశించి సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అజయ్ బాబు, సీనియర్ నాయకుడు లక్ష్మిరెడ్డి మాట్లాడుతూ అయ్యప్పగౌడ్, సీపీఐ మాజీ జిల్లాకార్యవర్గ సభ్యుడిగా, పట్టణ,మండల కార్యదర్శిగా పార్టీకి అనేక విధాలుగా సేవలు చేశారని గుర్తు చేశారు. మండలంలోని దొడ్డనకేరిలో ఎస్సీ, ఎస్టీలకు కొండపోరంపోకు భూములను పేద బడుగు బలహీన వర్గాల ఇంటి నివాస స్థలాలు ఇవ్వాలని పోరాటాలు చేసి హక్కులను సాధించిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. భూ పోరాటాలలో అక్రమ నిర్బంధాలను ఎదుర్కొన్నారని ఉన్నతమైన కుటుంబంలో జన్మించినప్పటికీ కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతాల పట్ల ఆకర్షితుడై, అనాతి కాలంలోనే దొడ్డికేరి గ్రామం ఎంపీటీసీ సభ్యుడిగా ప్రజల చేత ఎన్నుకోబడి సీపీఐ అభ్యర్థిగా గెలవడం జరిగిందన్నారు. 2021 సంవత్సరంలో అయ్యప్పగౌడ్ అనారోగ్యంతో మన మధ్య నుండి దూరమైనప్పటికి ప్రజా సమస్యలపై చేసిన పోరాటాలు చిరస్థాయిగా నిలిచి ఉన్నాయన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు వైటి భీమేష్, వెంకన్న, హుస్సేన్,షేక్షావలి, లక్ష్మీనారాయణ, ఏపీ రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు నరసప్ప,ఎల్లప్ప, ఏఐవైఎఫ్ నాయకులు రంజిత్ గౌడ్,రమేష్,గుడిసె ఈరన్న, భీమన్న తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుండే ఇంటర్ సప్లిమెంటరీ

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్ : ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పబ్లిక్ ప్రాక్టికల్ పరీక్షలు మే 1వ తేదీ నుండి నుండి 4వ వరకు నిర్వహించడం జరుగుతుందని ఆర్ఐఓ గురువయ్య శెట్టి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జనరల్ ప్రాక్టికల్ పరీక్షలు ప్రభుత్వ జూనియర్ కళాశాల టౌన్ కళాశాలలో జరుగునని వారు తెలిపారు. అదేవిధంగా ఒకేషనల్ ప్రాక్టికల్ పరీక్షలు సిపిఎం కోర్స్ ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలుర, ఎమ్మిగనూరులో ఇట్టి కోర్స్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆలూరులో మరియు మిగతా ఒకేషనల్ కోర్సులు ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కళాశాల బి.క్యాంప్ కర్నూలులో జరుగుతాయన్నారు. మార్చి 2024లో ప్రాక్టికల్ పరీక్షలు ఫెయిల్ అయిన పరీక్షఫీజు కట్టినవిద్యార్థులకు ప్రిన్సిపల్‌లు వెంటనే తెలియజేయవలసిందిగా కోరడమైనది ప్రాక్టికల్ ఎగ్జామినేషన్ టైమింగ్స్ ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు మరియు మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహిస్తామని వారు తెలిపారు.

భద్రత పెన్షన్ లబ్ధిదారులకు ఇంటి దగ్గరే పంపిణీ

విశాలాంధ్ర-జిల్లా పరిషత్తు : కర్నూలు గ్రామీణ మండలం గ్రామాలలోని 10,370 సామాజిక భద్రతా పింఛన్ లబ్ధిదారులకు మే జూన్ నెల పెన్షన్లను ఒకటో తేదీ నుండి 5వ తేదీ వరకు పంపిణీ చేయడం జరుగుతుందని ఎంపీడీవో ఎం నరసింహ నాయుడు తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వికలాంగులు తీవ్రమైన ఆరోగ్య సమస్యలు కలిగిన వారికి మంచానికే పరిమితమైన వారికి గ్రామ సచివాలయ సిబ్బంది ద్వారా నేరుగా ఇంటివద్దనే పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. మిగిలిన వారికి బ్యాంకు అకౌంట్లకు జమ చేయనున్నట్లు తెలిపారు.బ్యాంక్ అకౌంట్లకు జమ చేయడంలో సాంకేతిక సమస్యలు ఏర్పడితే అలాంటి వారికి కూడా నేరుగా ఇంటి దగ్గరే పంపిణీ చేస్తామని తెలిపారు. రేపటి నుండి ప్రతిలబ్ధిదారునికి అకౌంట్లో ద్వారా గాని నేరుగా ఇంటి వద్దే పెన్షన్ పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. పెన్షన్ దారులు ఎవరు ఆందోళన చెందవద్దన్నారు.

వైసీపీలో చేరిన 250 కుటుంబాలు

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : నగరంలోని 6వ వార్డుకు చెం దిన రసూల్ రహీం సహా 200 కుటుంబాలు సయ్యద్ నయీముద్దీన్ ఆధ్వర్యంలో 11 వ వార్డుకు చెందిన ఆరిఫ్, షబ్బీర్, ఉమర్ ఫరూక్, ఇర్ఫాన్ వారి మిత్రబృందం మారో 50 మంది బాబుబాయ్ ఆధ్వర్యంలో కర్నూలు నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఏఎండి ఇంతియాజ్, మాజీ ఎమ్మెల్యే ఎస్ వి మోహన్ రెడ్డి సమక్షంలో వైసీపీలో చేరారు. సోమవారం స్థానిక వైసీపీ కార్యాలయంలో వారికి ఇంతియాజ్ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. అభివృద్ధి సంక్షేమంతో కూడిన మేనిఫెస్టోకు ఆకర్షితులై వైసీపీలో ప్రజలు, యువత చేరుతున్నట్లు ఆయన చెప్పారు. కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు సురేందర్ రెడ్డిలు పాల్గొన్నారు.

ప్రతి ఓటరు ఓటును నిర్భయంగా వేయండి

విశాలాంధ్ర-హొలగుంద : అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు ఓటు నిర్భయంగా వే యాలని సీఐ వెంకటేశ్వర్లు అన్నారు. హొలగుందలో సో మవారం సాయంత్రం 6:30 గంటలకు పోలీస్ కవాతు నిర్వహించారు. ఎస్సీ కాలనీ బీసీ కాలనీ ఈవీసీ కాలనీలో పోలీసు కవాతు ర్యాలీ జరిగింది ఈ సందర్భంగా సిఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంతంగా ప్రజలు జరుపుకోవాలని అలాంటి ఘర్షణలు గొడవలుకుతావు లేకుండా చూడాలని ఎవరైనా సరే అసాంఘిక కార్యకలాపలకు ఘర్షణలకు దిగితే సహించేది లేదని హెచ్చరించారు. మండలంలో అక్రమ సారాపై గట్టిగా పెట్టామని, మార్లమడికి వద్ద ఎక్సైజ్ పోస్ట్ ఏర్పాటు చేసి వాహనాల తనిఖీ చేపట్టడం జరిగిందన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో పోలీసులు బస్సు తిరుగుతున్నారని గట్టి నిగా వహిస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఎస్సై పెద్దయ్య నాయుడు పోలీసులు కేంద్ర బలగాల పోలీసులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిన యువకులు

విశాలాంధ్ర-జిల్లా పరిషత్తు : కర్నూలు నగరానికి చెందిన మూడు, నాలుగు వార్డులకు చెందిన బండిమెట్ట, చిత్తారి వీధికి చెందిన యువకులు ఇలియాస్, దావుద్, అబ్దుల్లా, మొదలగు వందమంది యువకులు రాష్ట్ర ఓబీసీ సెల్ ప్రధాన కార్యదర్శి సి వెంకట్రాముడు ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కే బాబురావు,కర్నూలు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి షేక్ జిలాని భాషల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. సోమవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డిసిసి అధ్యక్షులు వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం విశ్రాంత పోలీసు అధికారి జోగి జాన్ సదానందం కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. కర్నూలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి షేక్ జిలాని భాష మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం కులాల, మతాల మధ్య చిచ్చుపెట్టి దేశాన్ని సర్వనాశనం చేయాలని చూస్తుందని ప్రజా స్వామ్య దేశంలో నియంత పాలన చేస్తామంటే ప్రజలు క్షమించరని విమర్శించారు.

మహిళల అభ్యున్నతి వైసీపీ ధ్యేయం-ఎంపీపీ హేమలత

విశాలాంధ్ర-చిప్పగిరి: మహిళల అభ్యున్నతే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మహిళల కోసం ఎన్నో సంక్షేమపథకాలు ప్రవేశ పెట్టడం జరిగిందని మండల ఎంపీపీ హేమలత పేర్కొన్నారు. సోమవారం ఆలూరు నియోజకవర్గ చిప్పగిరి మండల పరిధిలోని దేగులహాల్ లో వైసీపీ మండల కో-కన్వీనర్ సత్యరెడ్డి ఆధ్వర్యంలో ఆలూరు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి అభ్యర్థి విరుపాక్షి ఆదేశాలు మేరకు సతీమణి బుసినే రామాంజినమ్మ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో మండల ఎంపీపీ జూటూరు హేమలత పాల్గొని గ్రామంలోని ఇంటింటి ప్రచారం చేస్తూ వైసీపీ ప్రభుత్వం చేసిన పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో చిప్పగిరి సర్పంచు దాసరి గోవిందరాజులు, నేమకల్లు గ్రామ సర్పంచ్ ప్రేమ్ కుమార్, చిప్పగిరి మాజీ సర్పంచ్ సురేష్ రెడ్డి, వైసీపీ నాయకులు లాలు స్వామి, లింగన్న, సంఘాల గిరి, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు పేదలకు అందాలంటే మళ్ళీ జగన్ మోహన్ రెడ్డి సీఎం కావాలి

విశాలాంధ్ర- సి.బెళగల్ : నిరుపేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందాలంటే మళ్ళీ వైయస్ జగన్మోహన్ రెడ్డి సీఎం కావాలని కోడుమూరు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆది మూలపు సతీష్, కుడా చైర్మన్ రెడ్డిలు పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని బురాన్ దొడ్డి, కృష్ణదొడ్డి, గ్రామాల్లో వారు పర్యటించి అనంతరం మాట్లాడుతూ జగనన్న విడుదల చేసిన మేనిఫెస్టో పేద లకు వరంగా మారబోతుందని అలాగే జగనన్న ప్రభుత్వంలో అనేక సంక్షేమ పథకాలు లబ్ధిదారు లకు అందాయని కులాలకు మతాలకు తావివ్వ కుండా అందరికి నేను చేసిన ప్రభుత్వం మన జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వమే అని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో పుట్టిన పిల్లల నుండి ముసలి దాకా ఏదో ఒకరకంగా లబ్ధి చేకూర్చి వారి ని ఆర్థికంగా ఎదిగేలా కృషి చేశారన్నారు. జగనన్న ప్రభుత్వంలో విద్యా వైద్యం అందరికీ చేరువైందని వారు అన్నారు. కోడుమూరు నియోజకవర్గం అంటే వైసీపీకి అడ్డా అని కోడుమూ రు నియోజక వర్గంలో మీ అందరి సహకారంతో మళ్ళీ వై సీపీ జెండా ఎగ ర వేస్తామని వారు ధీమా వ్యక్తం చేశారు. రానున్న మే 13వ తారీకున జరిగే ఎన్నికల్లో ప్రజలంతా రెండు ఓట్లు పార్టీకి వేసి వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు బలపరిచిన ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆదిమూల సతీష్ ను ఎంపీ అభ్యర్థి బీవై రామయ్య ను భారీ మెజార్టీతో గెలిపించాలని వారు ప్రజలను కోరారు. కార్యక్రమంలో ఆర్ సోమశేఖర్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, సోమిరెడ్డి, రాజశేఖర్ రెడ్డి మరియు ఎస్ఎం భాష, సిబి గోవింద్ రెడ్డి, చెరువు పల్లె భాను ప్రకాష్ రెడ్డి, మల్లికార్జున రెడ్డి, వెంకటేష్, హారున్, గొల్లల దొడ్డి రంగారెడ్డి, పోలకల్ ప్రభాకర్ రెడ్డి తదితర వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓటమి భయంతోనే అధికార పార్టీ నాయకులపై విమర్శలా...?

ప్రజాదారణ లేకపోవడంతో విమర్శలతోనే ప్రజలను మభ్యపెడుతున్నారా

ఫైల్ ఫొటో

విశాలాంధ్ర-ఆదోని : బీజేపీ అభ్యర్థికి పొత్తులో భాగమైన టీడీపీ, జనసేన నాయకుల నుండి పూర్తి స్థాయిలో మద్దతు లేకపోవడంతో అధికారపార్టీ నాయకులపై లేనిపోని విమర్శలు చేసి ప్రజలను మభ్యపెడుతూ రెచ్చగొట్టేమాటలతో ప్రశాంతమైన ఆదోని నియోజకవర్గంలో చిచ్చుపెట్టేందుకే వచ్చాడని మేధావులు, యువతీ, యువకులు, రాజకీయ విశ్లేషకులు చర్చించుకుంటున్నారు. ప్రచారంలో వారం రోజుల క్రితం కత్తులతో బీజేపీ అభ్యర్థి, జనసేన నాయకులు చేతిలో పెట్టుకొని కత్తులను తిప్పుతూ ఆదోని ప్రజలకు ఎలాంటి సందేశాన్ని ఇవ్వదలుచుకున్నారో సమాధానం చెప్పాల్సిన అవసరం ఎంతైనా వుందని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. మొన్నటికి మొన్న టీడీపీ సీనియర్ నాయకుడు ఒక వర్గాన్ని కించపరిచేలా మీకు చేత కాదా అంటూ వారిని రెచ్చగొట్టే విధంగా ప్రచారం నిర్వహించడంపై వారి మాటలతో తటస్థ ఓటర్లు రకరకాలుగా చర్చించుకుంటున్నా. ఆదోనికి పరిచయం లేని వ్యక్తిని బీజేపీ అభ్యర్థిగా ప్రకటించడంతో నేను గెలిస్తే ఆదోనిని అభివృద్ధి పథంలో నడుపుతానని ఒకసారి చెబితే ముందుగా మీరు నాకు ఓట్లు వేసి గెలిపించండి తర్వాత అంతా నేను చూసుకుంటా అంటూ వందసార్లు చెప్పుకొస్తుండడంపై కూడ ప్రజలు పలురకాల అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. మండల పరిధిలో, వార్డుల్లో ఏ సామాజిక వర్గం వారు అధికంగా వుంటే వారిని మభ్యపెట్టేలా మాట్లాడటంపై పోటీలో వున్న అభ్యర్థుల అనుచరులు బీజేపీ అభ్యర్థిపై విమర్శనాస్త్రాలు సంధిస్తున్నారు. ఆదోని నియోజకవర్గంలో 15వ సారి శాసనసభ ఎమ్మెల్యే ఎన్నికలు జరగనున్నాయి కానీ ఎన్నడూ లేని విధంగా కులాల వారిగా మతాల మారిగా ఇలాంటి ప్రచారాలు నిర్వహించలేదని మేధావులు చర్చించుకుంటున్నారు. మీకు మీ గెలుపే ముఖ్యంగా భావించకుండ ఆదోనిని అభివృద్ధి చేసేందుకు ప్రణాళిక ఏమిటో ప్రజలకు వివరించకుండ ఫేస్‌బుక్, యూట్యూబ్, వాట్సాప్ గ్రూపుల్లో ప్రచారంలో మాట్లాడిన వీడియోలను ప్రచురిస్తూ చేస్తూ పోతే బీజేపీ అభ్యర్థిని నమ్మే స్థితిలో ఆదోని నియోజకవర్గ ప్రజలు లేరని, ఓటమి భయంతోనే ఇలాంటి విమర్శలు చేస్తుంటారని రాజకీయ విశ్లేషకులు, మేధావులు, నూతన ఓటర్లు, తటస్థ ఓటర్లు చెప్పుకొస్తున్నారు.

కనుల పండుగగా ఆంజనేయ స్వామి రథోత్సవం

విశాలాంధ్ర- ఆస్పరి : మండల పరిధిలోనే బిణిగేరి గ్రామంలో కొలిచేవారికి కొంగు బంగారంగా విరాజిల్లుతున్న ఆంజనేయ స్వామి రథోత్సవం సోమవారం సాయంత్రం 6 గంటలకు కన్నుల పండువగా అశేష భక్త జనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. అంతకుముందు ఆంజనేయ స్వామి మూల విరాట్ కు జలాభిషేకం, అర్చన, ఆకు పూజ, హెూమం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్వామి ఉత్సవ విగ్రహాన్ని రథంపై ప్రతిష్టించి ఆలయ ప్రాంగణం నుండి అశేష జన భక్తుల మధ్య తిక్కతాత దేవాలయం వరకు రథోత్సవాన్ని లాగారు. అక్కడ ప్రత్యేక పూజలు అనంతరం తిరిగి యధా స్థానానికి రథోత్సవాన్ని చేర్చారు. రథోత్సవాన్ని తిలకించేందుకు చుట్టూ ప్రక్కల గ్రామాల ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అలాగే స్వామికి మొక్కులు తీర్చుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా సీఐ హనుమంతప్ప ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకటేష్, ఎంపీటీసీ లక్ష్మీ, సోమన్న, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

వైభవంగా లింగమయ్య స్వామి రథోత్సవం

శంకరబండ గ్రామంలో కొలిచేవారికి కొంగు బంగారంగా విరాజిల్లుతున్న శ్రీ లింగమయ్య స్వామి రథోత్సవం సోమవారం అశేష భక్తాదుల మధ్య కన్నుల పండువగా అంగరంగ వైభవంగా సాగింది. ముందుగా ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.

ఎంపీడీవో కార్యాలయాన్ని చుట్టుముట్టిన తాగునీటి కష్టాల కులుమాల ప్రజలు

విశాలాంధ్ర-గోనెగండ్ల: కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతమైన గోనెగండ్ల మండల కేంద్రమైన గోనెగండ్ల లోని ఎంపీడీవో కార్యాలయాన్ని సోమవారం ఓబిసి జిల్లా మోర్చా ఉపాధ్యక్షులు గద్వాల రవికుమార్ నాయుడు, బిజెపి నాయకుడు కైరవాడి మల్లికార్జునల ఆధ్వర్యంలో కులుమాలకు చెందిన మహిళలు , యువకులు గ్రామ పెద్దలు సుమారు 200 మంది ఖాళీ బిందెలతో పాల్గొని గ్రామంలోని తాగునీటి సమస్యను పరిష్కరించాలని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కులుమాలకు మూడు తాగునీటి బోర్లు పంచాయతీ అధికారులు వేయించినప్పటికీ రెండు బోర్ల నీళ్లు గ్రామంలోని ఆధిపత్య పెద్దల సూచన సలహాల మేరకు కొన్ని కాలనీలకు తాగునీరు వదులుతున్నారన్నారు. బీసీ కాలనీలోని ఆరు వీధుల వారికి తాగునీరు వారానికి ఒకసారి వస్తుంది. అయినా నీళ్లుసమృద్ధిగా దొరకక ఒక్కొక్క కుటుంబం రెండు మూడు బిందెలు మాత్రమే తాగునీరు పట్టుకొని కాలక్షేపం చేస్తున్నామన్నారు. అసలే ఎండాకాలం తాగునీటి కష్టాలు ఎదుర్కోవాల్సిన పరిస్థితుల్లో నాలుగైదు నెలల క్రితం గ్రామంలోని కుళాయిల పైపులైన్లను పూర్తిగా ధ్వంసమైన అధికారులు గాని సర్పంచు పట్టించుకోక పోవడం, కేంద్ర ప్రభుత్వ జలజీవన్ పథకం ద్వారా ఇంటింటికీ కుళాయిలు ఏర్పాటు చేస్తామని పనులు అసంపూర్తిగా చేసి వదిలేయడంతో గత ఏడాది కంటే ఈ ఏడాది తాగునీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. విషయం తెలుసుకున్న ఎంపీడీవో శారదబాయి వారితో మాట్లాడేందుకు ప్రయత్నించగా అరగంటకు పైగా మహిళలు వృద్ధులు ఆమెను చుట్టుముట్టి తాగునీటి ఇబ్బందుల గోడును ఖాళీ బిందెలతో నిరసన నినాదాలను చేస్తూ వినతిపత్రం సమర్పించారు. ఈ విషయంపై శ్రీనివాస్ తో మాట్లాడుతూ కులుమల గ్రామంలో ప్రజల తాగునీటి పరిస్థితుల దృష్ట్యా సమస్యలు తలెత్తకుండా పరిష్కరించాలన్నారు.

మే డే వేడుకలు జయప్రదం చేయండి- ఏఐటీయూసీ

విశాలాంధ్ర - ఆలూరు : ప్రపంచ కార్మికులారా ఏకంకండి అనే నినాదంతో ఈరోజు ఆలూరు స్థానిక సీపీఐ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఏఐటీయూసీ తాలూకా అధ్యక్షులు శివ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వము కార్మికులపై అనుసరిస్తున్న 44 చట్టాలను 4 నల్ల చట్టాలుగా మార్చి కార్మికులను అణిచివేయాలని చూడడం తగదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రధానమంత్రి మోడీకి వత్తాసు పలకడం ఇది సరికాదని,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు హెచ్చరించారు. కార్మికులందరూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు బుద్ధి చెప్పడానికి 138వ మేడే ను విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో పులి రంగన్న, వీరేష్, గోవిందప్ప,రామంజి లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీ భీమరాయస్వామి రథోత్సవం

విశాలాంధ్ర - పెద్దకడబూరు : మండల పరిధిలోని జాలవాడి గ్రామంలో వెలసిన శ్రీ భీమరాయస్వామి రథోత్సవం సోమవారం అశేష భక్తవాహిణి నడమ కన్నుల పండువగా సాగింది. ఉదయం స్వామివారికి ఆలయ అర్చకులు నాగరాజు స్వామి జలాభిషేకం, పుష్పాలంకరణ, పంచామృతాభిషేకంలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి రథాన్ని పుష్పాలతో సుందరంగా అలంకరించారు. ఉత్సవమూర్తిని ఆలయంలో నుండి ఊరేగింపుగా రథం వద్దకు తెచ్చారు. స్వామివారి పూర్ణ కుంభంతో ఊరేగింపుగా స్వామివారి రథం వద్దకు తెచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఉత్సవ మూర్తిని రథంపై ప్రతిష్టించిన అనంతరం అశేష భక్తవాహిణి నడమ రథోత్సవం రమణీయంగా సాగింది. శ్రీ భీమరాయస్వామి రథోత్సవానికి తిలకించేందుకు చుట్టుపక్కల ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. సర్పంచు మల్లమ్మ, ఎంపీ టీసీ వెంకటేష్, మాజీ సర్పంచ్ విరుపాక్షిరెడ్డి, ఉప సర్పంచ్ ఉసేని, వైసీపీ నాయకులు ఆంజనేయులు, శివ, టీడీపీ నాయకులు ముక్కన్న, యంకన్న, కంబగిరి, శ్రీనివాసులు, తిమ్మప్ప, మునిస్వామి లు పాల్గొన్నారు.

కోడుమూరులో విస్తృతంగా టీడీపీ ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర- కోడుమూరు: కోడుమూరు పట్టణంలో సోమవారం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సోమవారం అసెంబ్లీ అభ్యర్థి బొగ్గుల దస్తగిరితో కలసి టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు కేఈ మల్లికార్జునగౌడ్ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి వారు ఎన్నికల ప్రచారం చేశారు.కోడుమూరు పట్టణంలో సాయంత్రం నుంచి రాత్రి వరకు టీడీపీ నాయకులు, కార్యకర్తలు ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. పట్టణంలోని 1వ వార్డులోని కోట్ల విజయభాస్కర్‌రెడ్డి నగర్,క్రిసెంట్ స్కూల్ ప్రాంతంలో నాయకులు, కార్యకర్తలు కలియ తిరుగుతూ ఇంటింటికి వెళ్లి ప్రజలను కలుసుకొని ఓట్లు అభ్యర్థిస్తున్నారు. రెండు ఓట్లు కూడా సైకిల్ గుర్తు పై వేసి ఎమ్మెల్యేగా దస్తగిరి,ఎంపీగా బస్తిపాటి నాగరాజును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గోపాల్ నాయుడు,బోసు,భాస్కర్, బడేసా గౌడ్, వాల్మీకి చంద్రన్న తదితరులు పాల్గొన్నారు.

ఆదోని అసెంబ్లీ స్థానానికి 10 మంది అభ్యర్థుల పోటీ

విశాలాంధ్ర-ఆదోని : ఆదోని అసెంబ్లీ అభ్యర్థుల ఉపసంహరణ గడువు ముగిసిన తర్వాత 10 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నట్లు ఆదోని అసెంబ్లీ రిటర్నింగ్ అధికారి/సబ్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ తెలిపారు. సోమవారం సబ్ కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో అసెంబ్లీ స్థానానికి పోటీ చేయు అభ్యర్థులకు కేటాయించిన గుర్తుల వివరాలను అభ్యర్థులకు అసెంబ్లీ రిటర్నింగ్ అధికారి తెలిపా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపసంహరణ గడువు ముగిసిన అనంతరం ఆదోని అసెంబ్లీ స్థానానికి 10 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారన్నారు. పోటీలోని అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు ముందుగా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు, రిజిస్టర్ పార్టీలు, స్వ తంత్ర అభ్యర్థులకు ఆప్షన్ మేరకు గుర్తులు కేటాయించిన జరుగుతుం దన్నారు. ఫార్మ్-ఎ, ఫార్మ్-బి ఇచ్చిన పార్టీల వారికి పార్టీ రిజర్వ్ చేసిన గుర్తే కేటాయించడం జరుగుతుందన్నారు. ఎలక్షన్ ఏజెంట్స్‌ను ఏర్పాటు చేసుకోవాలనుకునే వారు ఫార్మ్-8 ఇవ్వడంతో పాటు వ్యయ నిర్వ హణ కోసం ఒకరిని ఏర్పాటు చేసుకోవచ్చన్నారు.ఆసియాబాను అబ్లివాలె, బహుజన సమాజ్ పార్టీ , ఏనుగు, డా.పి.వి. పార్థసారథి, భారతీయ జనతా పార్టీ, కమలం, జి రమేష్ యాదవ్, భారత జాతీయ కాంగ్రెస్, హస్తం, వై.సాయి ప్రసాద్‌రెడ్డి, యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ , సీలింగ్ ఫ్యాన్, రంగన్న, జై భీమ్ రావు భారత్ పార్టీ, కోర్టు, స్వతంత్ర అభ్యర్థుల పేర్లు, పార్టీ, గుర్తులు ఉరుకుందు వడ్డే , స్వతంత్ర అభ్యర్థి, ల్యాప్ టాప్, జి. జయన్న, స్వతంత్ర అభ్యర్థి, పండ్ల బుట్ట , కే దస్తగిరి నాయుడు, స్వతంత్ర అభ్యర్థి, వజ్రం, బి.నాగరాజు, స్వతంత్రఅభ్యర్థి, ఆపిల్, యువరాజ్, స్వతంత్ర అభ్యర్థి, గ్లాస్ టంబ్లర్ తెలిపారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandra.com
కర్నూలు,మంగళవారం 30, ఏప్రిల్ 2024

నంద్యాల అభివృద్ధికి ఫరూక్ ఏం చేశారు - ఎమ్మెల్యే శిల్పా రవి

విశాలాంధ్ర - నంద్యాల : తెలుగుదేశం ఎమ్మెల్యే అభ్యర్థి ఫరూక్ నంద్యాల నియోజకవర్గ అభివృద్ధికి ఏమి చేశారో ప్రజలకు జవాబు చెప్పాలని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి నిలదీశారు. 21 ఏళ్లు పదవులు అనుభవించడం కాదని ప్రజలకు ఏమి చేశామో చూసుకోవాలని శిల్పా రవి హితవు పలికారు. సోమవారం శిల్పా రవి తన నివాసంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ఐదేళ్ల కాలంలో నంద్యాల అభివృద్ధికి కృషి చేశానని వైసీపీ ప్రభుత్వంలో నంద్యాల కు మెడికల్ కళాశాల, ఆసుపత్రి అభివృద్ధి, నాడు నేడు కింద అర్బన్ హెల్త్ సెంటర్ల ఏర్పాటు, రూ.184 కోట్ల తో అమృత్ స్కీమ్ పూర్తి చేసి నంద్యాల ప్రజలకు త్రాగునీరు ఇస్తున్నామన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేశామని తెలిపారు. ఎన్నికల కోడ్ ముగిసిన నెలలోపే కలెక్టరేట్ నూతన భవనం నిర్మిస్తామని, నంద్యాల లో నర్సింగ్ కళాశాల ఏర్పాటు చేస్తామని, గోరుకల్లు నుండి పైప్ లైన్ ద్వారా నంద్యాలలో నీటి సమస్య లేకుండా చూస్తామన్నారు. శిల్పా సేవా సమితి తరుపున మినిరల్ వాటర్ ప్లాంట్ లు, బస్ స్టాప్ లు, శిల్పా సహకర్ ద్వారా తక్కువ ధరకు నిత్యావసర వస్తువులు ఇలా ఎన్నో చేస్తున్నామన్నారు. స్థానికుడను అంటున్న ఫరూక్ ఏమి చేశావని ప్రశ్నించారు. ఇన్ని చేస్తున్నా తెలుగుదేశం నాయకులు మాత్రం అభివృద్ధి జరుగలేదని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. జగనన్న మేనిఫెస్టో ప్రజలకు ఆమోద యోగ్యంగా ఉందన్నారు. ఆశా వర్కర్లకు, అంగన్వాడీ లకు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు నవరత్నాలు వర్తించేలా జగన్నన్న మేనిఫెస్టోలో పొందుపరచడం సంతోషంగా ఉందన్నారు. టీడీపి, జనసేన, బిజెపి కూటమి మేనిఫెస్టోతో ప్రజలను మోసం చేయడానికి, వంచించడానికి వస్తున్నారని ఏద్దేవా చేశారు. ఈ సమావేశంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ మహేశ్వర రెడ్డి,కౌన్సిలర్ మజీద్, మాజీ కౌన్సిలర్ అనిల్ అమృతరాజ్, వైకాపా నాయకులు ప్రదీప్ రెడ్డి, సాయి పాల్గొన్నారు.

వరి పంట దిగుబడి లేక ఉపాధి కోల్పోయిన కార్మికులు

విశాలాంధ్ర-హొళగుంద : మండలంలో ప్రవహించే తుంగభద్ర ఎల్ఎల్సి దిగువ కాలువకు రబి సీజన్లో తుంగభద్ర బోర్డ్ అధికారులు నీటిని బంద్ చేయడంతో ఆయకట్టు రైతులు వరి పంటను వేయక బీడు భూములుగా వదిలేశారు .ఎల్ ఎల్ సి దిగువ కాలువలో నీరు వదిలి ఉంటే ఆయకట్టు రైతులు వరి పంట సాగును చేసేవారు. రబి పంటలను వేయకపోవడంతో వందలాదిమంది కార్మికులు ఉపాధి కోల్పోయారు .వరి ధాన్యాలు లేక రైస్ మిల్లులు వెలవెలబోతున్నాయి .గతంలో రబి పంటలు దిగుబడి ఆశాజనకంగా ఉండడంతో కార్మికులకు, రైతులకు, రైతు కూలీలకు, మహిళలకు చేతినిండా పని దొరకడమే కాక ఉపాధి దొరికేది. రబి సీజన్లో వరి పంటను అధికంగా పండించే ఆయకట్టు రైతులు భూములను బీడుగా వదిలి వేయడంతో ట్రాక్టర్లకు బాడుగ దొరకకుండా పోయిందని ట్రాక్టర్ యజమానులు వరి ధాన్యాల కాటా చేయడానికి లోడింగ్ అన్లోడింగ్ చేయడానికి పని దొరికేదని పంట దిగుబడి లేక పస్తులు ఉండాల్సి వస్తుందని కాటా హమాలీలు ఆరోపించారు .వరి ధాన్యాలు రైస్ మిల్లు వేస్తే కార్మికులకు ఉపాధి దొరికేది అయితే వరి గింజలు రైస్ మిల్లులకు తీసుకురాకపోవడంతో రైస్ మిల్లులకు ఆదాయం లేకుండా పోయింది .రబి సీజన్లో వరి పంటను రైతులు పండించకపోవడంతో రైస్ మిల్లులకు ఎలాంటి సరుకు రావడంలేదని బియ్యం ఉత్పత్తి చేయాలన్న గగనంగా మారిందని ఖర్చులు పెరిగాయంటున్నారు. కరెంట్ బిల్లు చేతితో వేసి కడుతున్నామని రైస్ మిల్ యజమాని మురళీధర్ అన్నారు మండలంలో వర్షం తక్కువగా కురవడంతో కరువుతో ప్రజలు అల్లాడుతున్నారు . కొద్దిపాటి రైతులు బోరు బావుల ద్వారా వరి పంటను పండించిన సిరుగుప్ప ,బళ్ళారి ప్రాంతాలకు తీసుకువెళ్లి అమ్ముకుంటున్నారు. రైస్ మిల్లులకు సరుకులు లేక వరి పంటలు పండగ కార్మికులు ఉపాధి కోసం రోజూ ఎదురు చూస్తున్నారు సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని హమాలీలకు తగిన ఉపాధి కల్పించాలని హమాలీ సంఘం నాయకులు కట్టప్ప డిమాండ్ చేశారు .హొళ గుందలో ఐదు రైస్ మిల్లులు ఉన్నప్పటికీ వరి ధాన్యం లేక మూతపడ్డాయి .ఖరీఫ్ సీజన్లో పండించిన వరి ధాన్యాలను రైతులు బళ్ళారి ,సిరుగుప్ప ,కంప్లి తదితర ప్రాంతాలకు తీసుకువెళ్లి అమ్ముకున్నారు బడా రైతులు మాత్రం గోదాములో వరి ధాన్యాలను నిర్వహించుకున్నారు రబి పంటలు లేకపోవడంతో వ్యాపారస్తులకు వర్తికల్ లావాదేవీలకు ఇబ్బంది కలిగింది.

వైసీపీ వీడి టీడీపీలోకి

విశాలాంధ్ర-చాగలమర్రి : మండలంలోని చిన్న బోధనం గ్రామనికి చెందిన యామా రామకృష్ణ రెడ్డి, హితేష్‌రెడ్డి, తేజరెడ్డి, మనహార్‌రెడ్డితో పాటు మరో 10కుటుంబాలు సోమవారం ఆళ్ల గడ్డ నియోజకవర్గం యువ నాయకులు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి సమక్షంలో వైసీపీ నుండి టీడీపీ లోకి చేరాయి. వీరందరికీభూమా జగత్‌విఖ్యాత్‌రెడ్డి పార్టీ కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చంద్రబాబు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలకు ఆకర్షితులై భూమా కుటుంబంపై నమ్మకంతో పార్టీలో చేరుతున్నారు. పార్టీలో చేరిన వారికి అండగా ఉంటూసముచిత స్థానం కల్పిస్తామన్నారు. రాబోవు ఎన్నికల్లో ఆళ్ల గడ్డ నియోజకవర్గం కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి భూమా అఖిలప్రియ, ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరిల సైకిల్ గుర్తుపై ఓటేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. మండల కన్వీనర్ లాయర్ నరసింహారెడ్డి, టీడీపీ నాయకులు రమణారెడ్డి, శగ్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సూపర్ సిక్స్ తో అందరికీ మేలు-టీడీపీ అభ్యర్థి రాఘవేంద్రరెడ్డి

విశాలాంధ్ర-పెద్దకడబూరు: టీడీపీ అధినేత చంద్రబాబు అమలు చేసే సూపర్ సిక్స్ పథకాలతో అందరికీ మేలు జరుగుతుందని మంత్రాలయం నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి రాఘవేంద్రరెడ్డి, రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని దొడ్డి మేకల, గంగులపాడు, రాగిమాన్ దొడ్డి, హనుమాపురం,హెచ్.మురవణి గ్రామాల్లో టీడీపీ అభ్యర్థి రాఘవేంద్ర రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం చంద్రబాబు బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ పథకాలను ప్రవేశ పెడుతున్నారని తెలిపారు.మేలో జరిగే ఎన్నికల్లో తనను గెలిపిస్తే ప్రతి గడపకు కాపలా ఉండి గ్రామాల అభివృద్ధికి తోడ్పడుతానన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అమలు కాని హామీలతో ప్రజలను మోసం చేశారని విమర్శించారు. మంత్రాలయం నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా మూడు సార్లు బాలనాగిరెడ్డి బీసీల ఓట్లతో గెలిచి, బీసీ బిడ్డకు ఓటేస్తే రౌడీయిజం మొదలవుతుందని చెప్పడానికి సిగ్గుండాలన్నారు. రాబోయే ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వానికి, బాలనాగిరెడ్డికి ఓటమి రుచి చూపించడానికి ప్రతిఒక్కరూ నడుం బిగించాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీనాయకులు బాబురావు, మల్లికార్జున, హనుమంతరెడ్డి, విజయ్ కుమార్, అంజి, ప్రతాప్ రెడ్డి, నరసింహారెడ్డి, లక్ష్మికాంతరెడ్డి, అయ్యప్ప,రాఘవేంద్రస్వామి, హనుమేష్, సోమన్న, వెంకట రామిరెడ్డి, రాముడు, సత్యన్న గౌడ్, రామలింగ, జనార్ధన్, నర్సయ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

సీఎం జగన్ ఇచ్చిన సంక్షేమ పథకాలతో పేదల కుటుంబాల్లో వెలుగు

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని 37 వార్డు నందమూరినగర్ లో వార్డు ఇన్చార్జి యూసఫ్ ఆధ్వర్యంలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైసిపి నాయకులు, మహిళలు హారతులతో, గజమాలతో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. సీఎం జగనన్న ఇచ్చిన సంక్షేమ పథకాలు మా కుటుంబాలలో వెలుగును నింపాయని, మళ్లీ జగనన్న రాష్ట్ర ముఖ్యమంత్రిగా, నంద్యాలకు శిల్పా రవి రెడ్డి ఎమ్మెల్యే కావాలని, మేమంతా ఫ్యాన్ గుర్తుకే ఓటు వేస్తామంటూ ప్రజలు తమ అభిప్రాయాన్ని ఎమ్మెల్యే శిల్ప రవి రెడ్డికి తెలియజేశారు. ఈ సందర్భంగా వైసీపీ అభ్యర్థి, ఎమ్మెల్యే శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు మంచి చేసినవారిని ఎప్పటికీ మర్చిపోరని, అలాగే 2019 ఎన్నికలలో జగనన్న ఇచ్చిన ప్రతి మాటను నెరవేరచ్చాడని, అలాగే 2024 ఎఎన్నికలలో కూడా గతంలో ఇచ్చి నెరవేర్చిన హామీలను కొనసాగిస్తూ పేదల కుటుంబాలలో వెలుగులు నింపుతున్నారని తెలిపారు. తెలుగుదేశం నాయకులు బూటకాలు, నాటకాలు మొదలు పెట్టారని మీముందుకు వస్తున్నారని వారి మోసపు మాటలు నమ్మరాదని కోరారు. నంద్యాల వైసీపీ అభ్యర్థులుగా ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి పోటీ చేయుచున్నారని వారికి మీ అమూల్యమైన రెండు ఓట్లను ఫ్యాను గుర్తుపై వేసి గెలిపించాలని కోరారు.

యాగంటీశ్వరుడికి పల్లకి మహోత్సవం

విశాలాంధ్ర- బనగానపల్లె : మండల పరిధిలోని యాగంటి ఉమా మహేశ్వరి దేవస్థానం నందు సోమవారం సందర్భంగా ఉమా మహేశ్వర వైభవంగా పల్లకి మహోత్సవం నిర్వహించబడినది. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమములో అలయాధికారి చంద్రశేఖర్ రెడ్డి, చైర్మన్ బుచ్చిరెడ్డి, సర్పంచు బెడుదల మహేశ్వర్‌రెడ్డి తదితరులు అర్చకులు మరియు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

టీడీపీ గెలుపు అభివృద్ధికి మలుపు భూమా అఖిలప్రియ

విశాలాంధ్ర- రుద్రవరం: త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ గెలుపు ప్రజా సంక్షేమ అభివృద్ధికి మలుపుగా నిలుస్తుందని తెలుగు దేశం పార్టీ అభ్యర్థి భూమా అఖిలప్రియ అన్నారు. సోమ వారం మండలంలోని మందలూరులో ఆమె జన సేన పార్టీ నాయకుడు ఇరిగెల రాంపుల్లారెడ్డి తో కలిసి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన పథకాలను గ్రామంలోని ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరించారు. అనంతరం గ్రామనడిబొడ్డులో ఏర్పాటుచేసిన సభలో ప్రజలను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల క్రితం వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ఒక్క ఛాన్స్ ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తామని ప్రజలను నమ్మించి ఓటు వేయించుకొని గెలిచిన తర్వాత ప్రజలను మరచి దోచుకోవడమే తప్ప ప్రజలకు చేసిందంటూ ఏమి లేదన్నారు . ప్రజలు మోసపూరిత వాగ్దానాలను నమ్మకుండా తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి గెలిపిస్తే తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టే ఫలాలను ప్రతి ఒక్కరికి తప్పకుండా అందేలా చేసి చూపిస్తామన్నారు. తెలుగుదేశం పార్టీని ఆదరించి తప్పకుండా ఓటు వేసి తనను అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆమె కోరారు. ఈ ప్రచారంలో గ్రామ నాయకులు రామశేఖర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

దర్గాలో ఫాతేహాలు సమర్పించిన బిసి రాజారెడ్డి

విశాలాంధ్ర-బనగానపల్లె: పట్టణంలోని మౌళాలి స్వామిని బనగానపల్లె మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి దర్శించుకుని ఫతేహాలు సమర్పించారు.ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు అత్తర్ కలాం, అల్తాఫ్, షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

జగన్ తో రాష్టం విధ్వంసం

విశాలాంధ్ర-వెలుగోడు: జగన్ ఐదేళ్ళ పాలన మొత్తం విధ్వంసం, దోపిడీ, దౌర్జన్యం తో సాగిందని , మళ్ళీ వైసీపీకి ఓటేసి మోసపోవద్దని నాయకులు అన్నారు. వెలుగోడులోని మోమిన్ రసూల్, అమీర్ అలీఖాన్ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం 107,109, బూతులలో బాబు సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ శ్రీశైలం నియోజక వర్గం అభ్యర్థి బుడ్డా రాజశేఖర్ రెడ్డి, పార్లమెంట్ అభ్యర్థి బైరెడ్డి శబరిని సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించిన తెలుగుదమ్ములు రషీద్, పటాన్, హుద్దూస్, కాజా, సద్దాం, భాష, సర్ఫరాజ్, కైఫ్, జు ఫ్రీ, మీ సార్, భగవాన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు మేనిఫెస్టోని నమ్మవద్దండి

విశాలాంధ్ర-ప్యాపిలి: చంద్రబాబు మేనిఫెస్టోని నమ్మి మోసపోవద్దని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని నల్ల మేకల పల్లి, జక్కసాని కుంట్ల, చంద్ర పల్లి, గుడిపాడు గ్రామాల్లో సోమవారం మంత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాలలో ఆయన మాట్లాడుతూ వైయస్సార్ పార్టీ అధికారంలోకి రాగానే పేదలకు నవరత్నాలు పేరుతో అనేక ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత మా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కిందని అంతేకాకుండా జగనన్న కాలనీ పేరుతోఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు మంజూరు చేశారని, అంతేకాకుండా రైతులకు రైతు భరోసా పేరుతో 16000 రూపాయలు వారి ఖాతాలలో జమ చేసి వారికి అండగా నిలుస్తారని గత పాలకులు 40 సంవత్సరాలు పాలన చేసిన గాని ఏమీ అభివృద్ధి జరగలేదని వైసిపి పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి బో రెడ్డిశ్రీ రామిరెడ్డి, మెట్టు వెంకటేశ్వర్ రెడ్డి, బోరా మల్లికార్జునరెడ్డి,వైసీపీ నాయకులు భాస్కర్ రెడ్డి, జయరామ్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, పుల్లారెడ్డి, వైసిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సొంతగూటికి చేరిన 25 కుటుంబాలు

విశాలాంధ్ర-అవుకు: కొండమీది గ్రామమైన కొండమనాయునిపల్లెకు చెందిన కొందరు ఇటీవల తెలుగుదేశం కండువా కప్పుకున్న విషయం విధితమే. వీరందరూ వైసిపి సీనియర్ నాయకులు చల్లా సూర్య ప్రకాష్ రెడ్డి, అవుకు ఎంపీపీ చల్లా రాజశేఖర్ రెడ్డి, వైసిపి ముఖ్య నాయకులు చల్లా విఘ్నేశ్వర్ రెడ్డి ల సమక్షంలో సోమవారం తిరిగి వైసీపీ కండువా కప్పుకున్నారు. వైకాపా పార్టీలో చేరిన వారిలో కోనేటి పెద్దన్న, కావేటి నాగరాజు, కావేటి భాస్కర్, పెద్దన్న, పరమటి పెద్దన్న, గోపాల్, కృష్ణుడు, వీరన్న, శివుడు, కోనేటి సుంకన్న,నోస్సం రామచంద్రుడు,నొస్సం మల్లేష్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా సొంతగూటికి చేరిన కార్యకర్తలను ఉద్దేశించి చల్లా సూర్య ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ కొండమీది గ్రామాలైన ఉప్పలపాడు, జూ నూతల, కొండమనాయినిపల్లి, పిక్కిర్ల పల్లి తండా, మన్నే నాయక్ తండా, ఇస్రా నాయక్ తండ, మరికుంట తండా, గ్రామాల ప్రజలు నాలుగు దశాబ్దాలుగా చల్లా కుటుంబానికి అత్యంత సన్నిహితంగా ఉంటున్నారని అన్నారు. చల్లా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ కొండమీది గ్రామాల ప్రజలు చల్లా కుటుంబానికి బానిసలు కాదని చల్లా కుటుంబంలోని సభ్యులని అన్నారు. చల్లా విగ్నేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయం కావున ఎవరు వచ్చి ఎన్ని ప్రలోభాలకు గురిచేసిన వాటికి లొంగకుండా అందరూ ఐకమత్యంగా ఉండాలని, ఎవరికి ఇలాంటి సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకువస్తే సమస్య పరిష్కారమయ్యే విధంగా చర్యలు తీసుకుంటారని అన్నారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా బనగానపల్లె నియోజకవర్గం లో వైసీపీ జెండా ఎగరడం ఖాయమని అన్నారు. నంద్యాల పార్లమెంటు అభ్యర్థి పోచ బ్రహ్మానందరెడ్డిని, బనగానపల్లి శాసనసభ అభ్యర్థి కాటసాని రామిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు. మే 13వ తేదీన జరగనున్న పోలింగ్ రోజున పెద్ద సంఖ్యలో ఓటర్లు పాల్గొని ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి బనగానపల్లె నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని అన్నారు. అన్ని అపోహలు వీడి సొంత గూటికి చేరడం ఆనందంగా ఉంది అని పార్టీలో చేరిన కొండమ నాయన పల్లి గ్రామస్తులు అన్నారు.

సూపర్ సిక్స్ పథకాలతోనే రాష్ట్ర సుపరిపాలన- గిత్తా జయసూర్య

విశాలాంధ్ర-జూపాడుబంగ్లా: తెలుగుదేశం పార్టీ అధికారం లోకి వస్తేనే రాష్ట్రంలో సుపరిపాలన సుపరిపాలన ఉంటుందని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గిత జయసూర్య అన్నారు. సోమవారం మండలంలోని తుడిచెర్ల గ్రామంలో ఎన్నికల శంఖారావం కార్యక్రమాన్ని మండల టిడిపి కన్వీనర్ కడియం వెంకటేశ్వర్లు యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి గిత్త జయ సూర్య మాట్లాడుతూ తెదేపా తోనే పేద ప్రజలకు న్యాయం జరుగుతుందని ఆయన అన్నారు. ఒక్క ఛాన్స్ ఇవ్వడంతో రాష్ట్రం ను 20 ఏళ్ల అభివృద్ధి వెనక్కి వెళ్లిందని వారు అన్నారు. అబద్ధపు మాయ మాటలతో జగన్మోహన్ రెడ్డి ప్రజలను నమ్మించారని వారన్నారు. నందికొట్కూరు నియోజవర్గంలో కంపెనీలు రావాలన్న అభివృద్ధి జరగాలన్న తెదేపా తోనే సాధ్యమవుతుందని వారు తెలిపారు. ప్రజలందరూ కలిసికట్టుగా పనిచేసి తెలుగుదేశం పార్టీ జెండాను నందికొట్కూరు నియోజకవర్గం లో ఎగరవేసి చంద్రబాబునాయుడు ని ముఖ్యమంత్రిగా చేద్దామని ప్రజలకు పిలుపునిచ్చారు. వైసీపీ ప్రభుత్వ పాలనలో ప్రజలు పూర్తిగా విసుగు చెందారని వారన్నారు. రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన ఘనత జగన్ కే దక్కిందని వారున్నారు. చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాల గురించి గ్రామంలో తిరిగి ప్రజలకు వివరించారు. మే 13న జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో మీ అమూల్యమైన ఓటును సైకిల్ గుర్తుకు వేసి వేయించి ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంపత్ కుమార్ యాదవ్, సురేష్ యాదవ్, వేణుగోపాల్ యాదవ్, వెంకటేశ్వర్లు, ఓనమాల ప్రసాదు ,సంజన ఒనమాల పుల్లయ్య ,రవి,ఐటిడి నాయకులు అహ్మద్ గ్రామ ప్రజలు టిడిపి అభిమానుల్లో తదితరులు పాల్గొన్నారు.

నమ్ముకున్నవారే నాకు టికెట్ రాకుండా కష్ట పెట్టారు

విశాలాంధ్ర- బనగానపల్లె: బనగానపల్లె కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎన్నికల బరిలో ఉన్న మాజీ పాత్రికేయుడు బాల పుల్లయ్య యాదవ్ సోమవారం బనగాన పల్లెలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. పట్టణంలోని వివిధ కూడళ్లలో పాదయాత్రగా,ప్రచార రథంపై పర్యటించి ప్రతి ఒక్కరిని స్వయంగా కలిసి కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకే ఓటు వేసి తనను గెలిపించాలంటూ అభ్యర్థించారు.ఈ సందర్భంగా స్థానిక పెట్రోల్ బంక్ కూడలి వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ ఎన్నికల్లో తాను కాంగ్రెస్ అభ్యర్థిగా టికెట్ పొందేందుకు ఎంతో కష్టపడ్డాడని అన్నారు. నన్ను నమ్ముకున్న వారే నాకు పార్టీ టికెట్ రాకుండా అడ్డుపడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. నా కష్టం వెనుక కన్నీళ్లు ఉన్నాయని అంటూ ఆయన మీడియా ముఖంగా కన్నీటి పర్యంతమయ్యారు. తనకు పార్టీ టికెట్ రాకుండా ఇబ్బందులకు గురిచేసినా కాంగ్రెస్ పార్టీ తనపై నమ్మకం ఉంచి బీఫామ్ అందజేసి బనగానపల్లె అభ్యర్థిగా ప్రకటించిదని అన్నారు. వారి నమ్మకాన్ని వమ్ముచేయకుండా ఎన్ని కష్టాలు ఎదురైనా నియోజకవర్గంలో పర్యటించి విజయం సాధిస్తానని అన్నారు.తనకు టికెట్ విషయంలో కృషిచేసిన నంద్యాల జిల్లా కాంగ్రెసు పార్టీ అధ్యక్షుడు, ఎంపీ అభ్యర్థి లక్ష్మీ నరసింహా, రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు షర్మిలకు ఇతర కాంగ్రెసు పెద్దలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

చంద్రబాబు మాటలు నమ్మి మోసపోవద్దు -ఎంపీపీ బుడ్డా భాగ్యమ్మ

విశాలాంధ్ర-ఉయ్యాలవాడ: ప్రజలకు మంచి చేసే ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డిని కాదని ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు మోసపూరిత మాటలు నమ్మి ఓట్ వేస్తె కష్టాలు తప్పవని ఎంపీపీ బుడ్డా భాగ్యమ్మ, పోచా శృతిలు ప్రజలకు తెలియజేశారు. సోమవారం మండలంలోని ఆర్. జంబులదిన్నె గ్రామంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అలాగే ఆళ్లగడ్డ వైఎస్ఆర్సిపి నాయకులు సిద్దార్థరెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు బుడ్డా చంద్రమోహన్ రెడ్డి, ఎంపీ సోదరుడు పోచా రాధాకృష్ణారెడ్డిలతో కలిసి గోవిందపల్లె గ్రామంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నంద్యాల పార్లమెంట్ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డి, ఆళ్లగడ్డ ఎమ్మెల్యే అభ్యర్థి గంగుల బ్రిజేంద్రారెడ్డిలకు ఫ్యాను గుర్తుపై రెండు ఓట్లు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో పోచా రాధమ్మ, దుత్తల మీనాక్షి, ఎంపీటీసీ సభ్యులు సత్తిగారి బాలిరెడ్డి, సర్పంచ్ పల్లె గురుప్రసాద్ రెడ్డి, స్పోర్ట్స్ కమిటీ చైర్మన్ ముసాని శివానందరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ బుడ్డ విష్ణువర్ధన్ రెడ్డి, లాలమ్మ గారి హుస్సేని అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

రవి అన్నను గెలిపించండి శిల్పారెడ్డి

విశాలాంధ్ర-నంద్యాల రూరల్: ప్రస్తుత నంద్యాల ఎమ్మెల్యే రవిచంద్ర కిషోర్ రెడ్డి అన్నను గెలిపించాలని సోదరి శిల్పరెడ్డి అన్నారు. నంద్యాల మండలంలోనీ పలు గ్రామాల్లో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశించిన పథకాలే రవి అన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు దోహదపడతాయని ఆమె గ్రామాల ప్రజలకు సంక్షేమ పథకాల గురించి సంపూర్ణంగా వివరించారు. ముఖ్యంగా పేదవారు ఆర్థికం గాను వెనుకబాడు ఉండడం వల్ల జగన్మోహన్ రెడ్డి వారి అభివృద్ధి కోసం నవరత్నాల పేరుతో ఎన్నో సంక్షేమ పథకాలను చేపట్టడం జరిగిందన్నారు. కాగా చంద్రబాబు నాయుడు 14 ఏళ్లు పరిపాలన చేసిన రాష్ట్ర ప్రజలకు ఎటువంటి మేలు చేయకపోగా స్కిల్ డెవలప్మెంట్ కేసులో ఇప్పటికే అనేక ఆరోపణలు ఎదుర్కొంటున్నారని ఆమె విమర్శించారు. మళ్లీ రాబోయే ఎన్నికల్లో తనను గెలిపిస్తే ప్రజలకు మేలు చేస్తానని చెప్పడం గమనార్హం. ఇప్పటికైనా ప్రజలు గమనించి ఆలోచించి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అన్నా రవిచంద్ర కిషోర్ రెడ్డిని ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డినీ గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి పార్టీకి కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సంక్షేమాభివృద్ధి కావలంటే వైసీపీని గెలిపించండి

విశాలాంధ్ర-చాగలమర్రి: సంక్షేమాభివృద్ధి కొనసాగాలంటే మరోసారి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని వైసీపీ అభ్యర్థి గంగుల బ్రిజేంద్రా రెడ్డి సోదరి గంగుల అవంతికారెడ్డి పిలుపు నిచ్చారు. సోమవారం ఆమె నగళ్లపాడు, కలుగోట్లపల్లె, నేలంపాడు గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఇంటింటికీ వెళ్ళి ఫ్యాన్ గుర్తుకు ఓటేసి వైసీపీ నియోజక వర్గ అభ్యర్థి తన సోదరుడు గంగుల బిజేంద్రారెడ్డిని,నంద్యాల పార్లమెంట్ అభ్యర్థి పోచా బ్రహ్మానందారెడ్డి లను భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు.కార్యక్రమంలో ఎంపిపి వీరభద్రుడు, మండల కన్వీనర్ కుమార్ రెడ్డి, జిల్లా సేవాదల్ అధ్యక్షుడు గణేష్‌రెడ్డి, సర్పంచు దస్తగిరిరెడ్డి, చాగలమర్రి ఉపసర్పంచు సోహెల్, వైసీపీ నాయకులు చిన్నరాముడు, బ్రహ్మానందరెడ్డి, నరసింహారెడ్డి, రమణారెడ్డి సుదర్శన్ రెడ్డి, గుండుసా, రఘునాథరెడ్డి, సంజీవరెడ్డి, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ పాలనలో అందరికీ అన్యాయం

విశాలాంధ్ర-కొలిమిగుండ్ల : వైసీపీ పాలనలో ఏ వర్గానికి న్యాయం జరగలేదని అందరూ ఇబ్బందులు పడ్డారని టిడిపి సీనియర్ నాయకులు ఐవి పక్కిరరెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రమైన కొలిమిగుండ్ల లో టిడిపి మండల అధ్యక్షులు మూలే రామేశ్వర్‌రెడ్డి, టిడిపి నాయకులు అందేరాము, నరసింహులు,బిజ్జం విజయ భాస్కర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ చంద్రశేఖర్, విజయ్ గోపాల్, జనసేన పెద్దయ్య తదితరులతో కలిసి ఆయన ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐ వి పక్కిరా రెడ్డి మాట్లాడుతూ టిడిపి తోనే అందరికీ సంక్షేమ అభివృద్ధి పలాలు అంది సంతోషంగా ఉంటారన్నారు. టిడిపి అధికారంలోకి రాగానే అమలు చేసే సూపర్ సిక్స్ పథకాలు పేదబడుగు బలహీన వర్గాల అభివృద్ధికి అండగా ఉంటాయన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో ధరలు ఆకాశాన్ని తాకుతుండడంతో పేదలు బ్రతకలేని పరిస్థితికి వచ్చారన్నారు. టిడిపి పాలన వస్తేనే టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని అన్నారు.సార్వత్రిక ఎన్నికల్లోపోటీచేస్తున్న బనగానపల్లి టిడిపి అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డిని, నంద్యాల ఎంపీ అభ్యర్థిని బైరెడ్డి శబరిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ప్రచారంలో బొట్టు స్వామి, టైలర్ వెంకట్రాముడు, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి శిల్పా తోనే సాధ్యం

విశాలాంధ్ర-వెలుగోడు:శ్రీశైలం నియోజకవర్గ అభివృద్ధి చెందాలంటే మళ్ళీ ఎమ్మెల్యేగా శిల్పా చక్రపాణి రెడ్డి రావాలని, శిల్పాకు ఓటు వేసి గెలిపించాలని శిల్పా కూతురు శ్వేతారెడ్డి కోరారు. వైసీపీ నాయకులు వెలుగోడు లో సోమవారం ఇంటింటి ప్రచారం చేశారు.జగన్ ద్వారా మీకు మంచి జరిగింది అని తోస్తే మళ్ళీ ఫ్యాన్ గుర్తు కు ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు పాల్గొన్నారు.